ఆదర్శనీయం బళ్లారి రాఘవ జీవితం : కలెక్టర్

బళ్లారి నివాళులు అర్పిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

నాటక రంగ మహనీయుడైన బళ్లారి రాఘవ నటుడుగానే కాక సమాజ మార్పుకు కృషి చేసిన ఆయన జీవితం యువతకు ఆదర్శమని కలెక్టర్ టిఎస్.చేతన్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో రాఘవ 145వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బళ్లారి రాఘవ నటుడుగా, సమాజ మార్పుకు కషిచేసిన మేధావిగా, వక్తగా, రచయితగా చరిత్రలో చిరస్థాయిగా మిగిలిపోయిందన్నారు. చిన్న వయసులోనే నాటక రంగంలో చేరిన ఆయన అందులో చెరగని ముద్ర వేశారన్నారు. తన నటనతో మహాత్మా గాంధీని సైతం మెప్పించారన్నారు. ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ ఇన్‌ఛార్జి, డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, ఏవో వెంకటనారాయణ పాల్గొన్నారు.

మెగా చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

రైతు కోసం..!

◆ జిల్లాలో 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' ప్రారంభ కార్యక్రమాలు
◆ పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు
◆ 2,65,040 మంది రైతులకు లబ్ధి

ప్రజాశక్తి-రాప్తాడు

'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' ద్వారా రూ.7వేల సాయాన్ని అందించి కూటమి ప్రభుత్వం రైతుల కోసం పని చేస్తోందని నిరూపించకుందని జిల్లా ఎమ్మెల్యేలు తెలియజేశారు. సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం" మొదటి విడతను కూటమి ప్రభుత్వం శనివారం ప్రారంభించింది. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఈ పథకం ప్రారంభ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో మంత్రి, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొని అన్నదాత సుఖీభవ మెగా చెక్కులను విడుదల చేశారు. రాప్తాడు నియోజకవర్గం, కనగానపల్లి మండలకేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, కలెక్టర్ టిఎస్.చేతన్ పాల్గొన్నారు. జిల్లాలో 2,65,040 మంది రైతులకు రూ.18087.48 లక్షల లబ్ధి చేకూరిందని అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఎన్నికల ఇచ్చిన హామీ మేరకు రైతులకు అండగా కూటమి ప్రభత్వం నిలుస్తోందని తెలిపారు. అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేసి రైతు ప్రభుత్వం అని నిరూపించుకుందని తెలియజేశారు.

శ్రమకు దక్కని ఫలితం..!

◆ హమాలీలకు దక్కని భరోసా ◆ చాలీచాలని ఆదాయంతో జీవనం ◆ పట్టించుకోని ప్రభుత్వాలు

ప్రజాశక్తి-పెనుకొండ టౌన్

సివిల్ సప్లయ్ హమాలీలు బండ బరువులు మోస్తున్నా వారి కష్టానికి తగిన ప్రతిఫలం దక్కడం లేదు. రేషన్ షాపులకు సంబంధించి ప్రభుత్వం పంపిణీ చేస్తున్న నిత్యావసర వస్తువులను దింపడం, ఎత్తడం చేస్తున్నారు. గోడౌన్లలో అన్ లోడింగ్ చేయడం, వాటిని తిరిగి వాహనాల్లోకి లోడ్ చేసి సంబంధిత చౌకదాన్యపు డిపోల్లో దింపే పనులను వీరు చేస్తున్నారు. ఒళ్లు గుళ్ల చేసుకుంటూ బరువులను మోస్తున్న వీరి సంక్షేమాన్ని ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. తమ కష్టానికి తగిన ప్రతిఫలం ఉండడం లేదంటూ హామీలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సత్యసాయి జిల్లాలోని 12 స్టాక్ పాయింట్లు ఉన్నాయి. ఇందులో 250 మంది హమాలీలు పనిచేస్తున్నారు. వీరు జిల్లాలోని చౌకధాన్యపు దుకాణాలకు నిత్యావసరాలను అందజేస్తున్నారు. హమాలీలు స్టాక్ పాయింట్లలో లోడింగ్, అన్‌లోడింగ్ చేస్తూ నిత్యావసర వస్తువులను డీలర్లకు చేరుస్తున్నారు. ఇంత పని చేస్తున్న వీరికి ఇప్పటకీ ఈఎస్ఐతో పాటు జీవిత బీమా సౌకర్యం అందని ద్రాక్షలా మారింది.

సమస్యల నడుమ హమాలీలు

గతంలో చౌక ధాన్యపు దుకాణాల వద్ద నిత్యావసర వస్తువులను అన్‌లోడింగ్ చేసే సందర్భంలో డీలర్లు నేరుగా హమాలీలకు అన్లోడింగ్ ఛార్జీలు ఇచ్చేవారు. గత వైసిపి ప్రభుత్వంలో థర్డ్‌పార్టీ ద్వారా బిల్లులను కార్మికుల ఖాతాల్లో వేసే పద్ధతి తెచ్చారు. కొన్ని నెలలు తర్వాత ఆ పద్ధతిని ఆపి ఎవరైతే లారీ కాంట్రాక్టర్ ఉంటారో వారి ఖాతాల్లో జమ చేయడం ప్రారంభించారు. ఈ విధానంతో కార్మికులకు నెలనెలా సక్రమంగా బిల్లులు అందడం లేదు. గతంలో లాగా ఎఫ్‌ఈ షాపుల వద్ద అన్‌లోడింగ్ సమయంలో నేరుగా డీలర్లే అన్లోడింగ్ ఛార్జీలు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని హమాలీలు కోరుతున్నారు. అన్‌లైన్ రూట్ మ్యాపింగ్ అని చెప్పి ఎఫ్‌పి షాపులు మార్చడం వల్ల షాపులు తగ్గి హమాలీలకు వేతనాలు తగ్గాయి. ఇలా చాలీచాలని వేతనాలతో హమాలీలు ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలకు 25 కిలోల బియ్యం బస్తాలను పెట్టడంతో లోడింగ్, అన్లోడింగ్‌కు హమాలీలకు ఇబ్బందిగా మారింది. గతంలో డీలర్ల వద్దనే మధ్యాహ్నం భోజన పథకానికి అవసరమైన బియ్యాన్ని దింపేవారు. పాఠశాలలు ఇరుకు ప్రాంతంలో ఉండడంతో దారిలేక లారీలు చాలా దూరంలో నిలుపుతున్నారు. దీంతో హమాలీలు చాలా దూరం నుంచి బియ్యం బస్తాలను మోసుకుని పాఠశాలల వద్దకు వెళ్లాల్సి వస్తోంది. దీనికితోడు పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటలలోపు అన్లోడింగ్‌కు రావాలని చెప్పడం కూడా హమాలీలకు ఇబ్బందిగా మారింది.

హమాలీల సమస్యలు పరిష్కరించాలి

కష్టపడి పని చేస్తున్న హమాలీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి. వీరిని ప్రభుత్వ 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి. ప్రతి నెలా 5వ తేదీ వేతనాలు చెల్లించాలి. సరుకు లోడింగ్, అన్‌లోడింగ్ విషయంలో హమాలీలపై పనిఒత్తిడి తగ్గించాలి. 12 రోజుల పని విధానాన్ని అమలు చేయాల్సుంది. మృతిచెందిన హమాలీ కార్మికుల కుటుంబాలకు రావాల్సిన నష్టపరిహారం, బిల్లులు వెంటనే ఇవ్వాలి. హమాలీ కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేసి ఆదుకోవాలి.

నాగరాజు,
ఎపి సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్
జిల్లా ప్రధాన కార్యదర్శి.

ఆర్థిక ఇబ్బందులున్నా హామీలు అమలు చేస్తున్నాం

మంత్రి సవిత

ప్రజాశక్తి-సోమందేపల్లి

కొత్త పింఛన్లను పంపిణీ చేస్తున్న మంత్రి సవిత

ఆర్థిక ఇబ్బందులున్నా ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీనీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తుం దని మంత్రి ఎస్.సవిత తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో శనివారం స్పౌజ్ పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మందికి పైగా వితంతువులకు స్పౌజ్ పింఛన్లు అందజేశామన్నారు. చేనేతలకు ఈ నెల 7వ తేదీ నుంచి ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తున్నామన్నారు. ఈ నెల 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. మండలంలో 130 మందికి స్పౌజ్ పింఛన్లు మంజూరు చేశామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద 6,446 మంది రైతులకు రూ. 7 వేల చొప్పున రూ. 4.32 కోట్లు ఖాతాల్లో జమ చేశామన్నారు. చేనేతలకు కొత్తగా 65 వర్క్ షెడ్లు మంజూరయ్యాయని, 271 మందికి పనిముట్లు ఇస్తామన్నారు. 9 ఆర్ఒ ట్యాంకులు నిర్మిస్తున్నామన్నారు. సోమందేపల్లి-అడ్డాకులపల్లె రోడ్డు మంజూరైందని త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. బిసి బాలికల హాస్టల్ మంజూరైందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటలక్ష్మి, ఇన్‌ఛార్జి తహశీల్దార్ మారుతి, మాగే చెరువు సర్పంచి నరసింహులు, టిడిపి మండల కన్వీనర్ వెంకటేష్, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, టౌన్ కన్వీనర్ వడ్డే సురేష్, నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మంత్రి సవితకు సన్మానం

హామీ మేరకు మర మగ్గాలకు 500 యూనిట్లు, చేనేత మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అమలు చేయడంతో సోమందేపల్లిలోని మరమగ్గాలు, చేనేత మగ్గాల కార్మికులు తొగటవీర క్షత్రియ సంఘం అధ్యక్షులు సిసి.హరిదాస్ ఆధ్వర్యంలో చేనేత జౌళి శాఖ మంత్రి సవితను సన్మానించారు. వారు మంత్రికి నోట్ పుస్తకాలు, పెన్నులు అందజేసి శాలువాలతో సత్కరించారు. ప్రభుత్వం చేనేత రంగానికి మరింత చేయూతనివ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎల్ఐసి మహమ్మద్, రంగన్న, గోపాల్, గట్టా మహేంద్ర, మురళి, ప్రకాష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాల తయారీ కేంద్రం పునఃప్రారంభం

వ్యవసాయానికి 9 గంటల పాటు నిరంతరంగా నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. మంత్రి శనివారం పట్టణంలోని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(ఏఈఈ) ఆపరేషన్ కార్యాలయం నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం 20 ఏళ్లుగా మూతపడిన విద్యుత్ స్తంభాల తయారీ కేంద్రాన్ని పునఃప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ 1986లో మా తండ్రి మాజీ మంత్రి ఎస్.రామచంద్రరెడ్డి ఇక్కడి ప్రజల అవసరాలకై స్తంభాల తయారీ కేంద్రాన్ని ప్రారంభిచగా అని వార్య కారణాల వల్ల మూతపడిందన్నారు. తిరిగి రూ. 3.5 కోట్ల వ్యయంతో ఆ కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. నియోజకవర్గంలో త్వరలో 3 సబ్ స్టేషన్లకు భూమి పూజ చేస్తామని, పూర్తయిన 2 సబ్‌స్టేషన్లను ప్రారంభిస్తామన్నారు. సూర్యఘర్ రాయితీలు, ప్రయోజ నాలను వివరించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్, టిడిపి జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప, విద్యుత్ శాఖ డీఈ, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు బోధనేతర పనులు వద్దు

ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

నిరసన తెలుపుతున్న ఫ్యాప్టో నాయకులు

బోధనేతర పనులతో ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టకుండా వాటిని మినహాయించాలని ఫ్యాప్టో నాయకులు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో పుట్టపర్తి ఆర్డీవో కార్యాలయం వద్ద శనివారం ఉదయం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో ఛైర్మన్ గజ్జల హరిప్రసాద్ రెడ్డి, సెక్రటరీ జనరల్ కట్టుబడి గౌస్ లాజం మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధన తప్ప ఏ ఇతర బోధనేతర కార్యక్రమాలు లేకుండా చూడాలన్నారు. పి-4 కార్యక్రమాన్ని ఉపాధ్యాయులకు నిర్బంధం చేయరాదన్నారు. ఎంఇఒ-1 పోస్టులను భర్తీ, ఇన్‌ఛార్జి ఇచ్చే క్రమంలో జీవో నెంబర్ 73 ప్రకారం ఉమ్మడి సీనియారిటీని పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 12వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేసి 30 శాతం మధ్యంతర భృతిని ఇవ్వాలని కోరారు. 3 పెండింగ్ డీఏలు, 11వ పిఆర్‌సి బకాయిలు, సరెండర్ లీవ్ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. ఏకీకత సర్వీస్ రూల్స్ సమస్యలు పరిష్కరించాలన్నారు. కారుణ్య నియామకాలు, అంతర్ జిల్లాల బదిలీలు, గ్రేడ్-2 పండిట్లు, పిఈటిలకు ఉద్యోగోన్నతుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు చంద్ర, సుధాకర్, బడా హరిప్రసాద్ రెడ్డి, శమీఉల్లా, రామకష్ణ వెంకట నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తు చేసుకోండి

కొత్తచెరువు : ల్లాలోని ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని డిఇఒ జి.కృష్ణప్ప శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోనే అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ఎపిఎంఎస్, ఎపిఎస్‌డబ్ల్యుఆర్‌ఈఐఎస్, ఎపిఆర్ఇఐఎస్, కెజిబివి, డైట్‌లో పని చేస్తున్న ఉపాధ్యాయులు ఈ నెల 8వ తేదీ లోపు ఎంఇఒ కార్యాలయాల్లో దరఖాస్తులు అందజేయాలన్నారు. పదేళ్ల బోధన అనుభవం కలిగి ఉన్న వారు అర్హులన్నారు. రాష్ట్రస్థాయికి దరఖాస్తు చేసుకునేవారు గతంలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొంది ఉండాలన్నారు.

జిల్లాస్థాయి స్పోర్ట్స్ పోటీలకు..

జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ జడ్పీ, మున్సిపల్ పాఠశాలల్లో పని చేస్తున్న పిఈటిలు జిల్లా స్థాయి స్పోర్ట్స్ పోటీలకు ఈ నెల 3వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని డిఇఒ జి.కృష్ణప్ప తెలిపారు. 2025 నుంచి 2027 వరకూ అండర్-14, 15, 17, 19కు సంబంధించి పోటీలకు 58 ఏళ్ల లోపు ఉండి కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన వారు అర్హులన్నారు.

జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికన విద్యార్థులు

జాతీయస్థాయి హాకీ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

హాకీ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 1 నుంచి 12వ తేదీ వరకూ కాకినాడలో జరిగే 15వ జాతీయ స్థాయి జూనియర్ మహిళల హాకీ పోటీల్లో పాల్గొనే ఎపి జట్టుకు జిల్లాకు చెందిన సింధు, పవిత్ర ఎంపికైనట్లు హాకీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు, జిల్లా జనరల్ సెక్రటరీ బి.సూర్యప్రకాష్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. గత జూన్‌లో భీమవరంలో జరిగిన రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో శ్రీసత్యసాయి జిల్లా జట్టు తృతీయ స్థానంలో నిలిచిందన్నారు. ఆ పోటీల్లో సింధు, పవిత్ర ప్రతిభ కనపరిచి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారిణులను సూర్యప్రకాష్, జిల్లా అధ్యక్షులు బివి. శ్రీనివాసులు, గౌరవాధ్యక్షులు బండి వేణుగోపాల్, పల్లెం వేణుగోపాల్, వైస్ ప్రెసిడెంట్ ఉడుముల రామచంద్ర, గౌరీప్రసాద్, మహమ్మద్ అస్లాం, ఊకా రాఘవేంద్ర, ట్రెజరర్ అంజన్న, జాయింట్ సెక్రటరీ అరవింద్‌గౌడ్, చందు, కోచ్ హస్సేన్, డైరెక్టర్లు మారుతి, ఇర్షాద్, అమునుద్దీన్, కిరణ్ అభినందించారు.

నల్లచెరువు సిడిపిఒగా వెంకటలక్ష్మి

ప్రజాశక్తి-నల్లచెరువు

నల్లచెరువు ఐసిడిఎస్ ప్రాజెక్టు రెగ్యులర్ సిడిపిఒగా వెంకటలక్ష్మి శనివారం బాధ్యతలు స్వీకరిం చారు. ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తాన న్నారు. అన్ని విషయాల్లో పారదర్శకంగా వ్యవహరించి అర్హులకు న్యాయం చేస్తానన్నారు. తనకల్లు, నల్లచెరువు, గాండ్లపెంట మండలాల్లో పనిచేస్తున్న మినీ అంగన్వాడీ, అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వై జర్లు, ఆయాలు పిల్లలకు పౌష్టికాహారం అందించడం కోసం తమ వంతు కృషి చేయాలన్నారు.

మంచిగా మారి బయటకు వెళ్లండి

జిల్లా జడ్జి ఈ.భీమారావు

ప్రజాశక్తి-హిందూపురం

ఖైదీలతో సమస్యలు తెలుసుకుంటున్న జిల్లా న్యాయమూర్తి ఈ.భీమారావు

ఉపకారాగారంలో ఉన్న రిమాండ్ ఖైదీలు వారి ప్రవర్తను మంచిగా మార్చుకుని బయటకు వెళ్లాలని జిల్లా జడ్జి ఈ.భీమారావు సూచించారు. శనివారం స్థానిక ఉపకారాగారాన్ని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ, జిల్లా న్యాయాధికారి సంస్థ కార్యదర్శి రాజశేఖర్, సీనియర్ సివిల్ జడ్జి డి.వెంకటేశ్వర్లు నాయక్, ప్రత్యేక న్యాయమూర్తి రమణయ్యతో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిమాండ్ ఖైదీలతో నేరుగా సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా జడ్జి భీమారావు మాట్లాడుతూ క్షణికావేశంలో చేసిన తప్పులను సరిదిద్దుకుని కారాగారం నుంచి బయటకు వెళ్లేప్పుడు ప్రతి నిందితుడిలోనూ మార్పు రావాలన్నారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం అందజేస్తామన్నారు. ఉపకారాగారంలో ఆన్‌లైన్ సౌకర్యం లేకపోవడాన్ని గమనించి వెంటనే ఆ సౌకర్యాన్ని అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాజశేఖర్, నవేరా, భరత్ సింహ తదితరులు పాల్గొన్నారు.

భవన సముదాయం పరిశీలన

సీనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానం సమీపంలో నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణాలను జిల్లా జడ్జి భీమారావు పరిశీలించారు. ప్రస్తుతం పైకప్పు స్థాయిలో పనులు జరుగుతుండడంతో వాటి నాణ్యతపై ఆర్అండ్‌బి ఇంజనీర్, కాంట్రాక్టర్ రంగనాథ్‌తో అడిగి తెలుసుకున్నారు. నాణ్యతతో నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.

వికలాంగుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

మున్సిపల్ ఛైర్మన్ రమేష్ కుమార్

ప్రజాశక్తి-హిందూపురం


దివ్యాంగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

వికలాంగులకు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని మున్సిపల్ ఛైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న భవిత కేంద్రంలో దివ్యాంగులకు అవసరమైన పరికరాల పంపిణీ కోసం విభిన్న ప్రతిభావంతుల గుర్తింపు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు అవసరమైన వీల్ చైర్లు తదితర పరికరాలను అందజేయడం కోసం ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శిబిరంలో గుర్తింపు పొందిన దివ్యాంగులకు జనవరి మాసంలో వివిధ రకాల పరికరాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఈడి ఆనంద్ బాబు, ఎంఈఓలు గంగప్ప, ప్రసన్న లక్ష్మీ, ఎంజిఎం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండు రంగనాయకులు, దుర్గాబాయ్ దేశ్ ముఖ్ హెచ్ఎం.సూర్యనారాయణ, ఉపాధ్యాయులు ఐఈఆర్పీలు లలిత, నందిని, అలింకో డాక్టర్లు ఫిజియోథెరపిస్టులు, పిల్లల తల్లితండ్రులు పాల్గొన్నారు.

బ్యాంకుల భద్రత పటిష్టంగా ఉండాలి : ఎస్పీ

పుట్టపర్తి రూరల్ : బ్యాంకుల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ వి.రత్న ఆదేశించారు. బ్యాంకుల వద్ద భద్రతా ప్రమాణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శనివారం పట్టణంలోని జిల్లా పోలీస్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీ బ్యాంకు అధికారులతో సమీక్ష, సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ ఇటీవల కాలంలో బ్యాంకుల్లో తరచూ చోరీలు జరుగుతున్నాయన్నారు. కావున బ్యాంకులు, ఎటిఎం కేంద్రాల వద్ద నాణ్యమైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు ఎప్పట కప్పుడు ముందస్తు జాగ్రత్తలు పాటించా లన్నారు. సమావేశంలో డీఎస్పీ విజయ్‌కుమార్, ఎల్‌డిఎ ఎవి రమణకుమార్, వివిధ బ్యాంకుల రీజినల్ మేనేజర్లు రమేష్, శశిధర్, ముఖర్జీ, డిసిఆర్‌బి, సైబర్ సిఐలు శ్రీనివాసులు, మోహన్, జిల్లాలోని బ్యాంకు మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

మెగా లోక్ అదాలత్ పై సమీక్ష నిర్వహిస్తున్న న్యాయమూర్తులు

సెప్టెంబర్ 13న జాతీయ మెగా లోక్ అదాలత్

అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ

ప్రజాశక్తి-హిందూపురం

పోలీసులు, న్యాయవాదులు కేసుల పరిష్కారానికి సహకరించాలని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ కోరారు. శనివారం స్థానిక అదనపు జిల్లా కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్, ప్రత్యేక న్యాయమూర్తి రమణయ్యలతో కలిసి జిల్లా అదనపు న్యాయమూర్తి కంపల్లె శైలజ జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెప్టెంబర్ 13వ తేదీన ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాజీ కాదగిన కేసులను పోలీసులు పరిష్కరించినందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో భాగంగా పోలీస్ స్టేషన్ల వారీగా ఎన్ని కేసులను పరిష్కరించుకునే అవకాశం ఉంటుందన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, న్యాయవాదులు సుదర్శన్, సిద్దు, గోపాలకష్ణ, సంతోషి కుమారి, నవేరా, రవిచంద్రలతో పాటు ఆయా న్యాయస్థానాల సిబ్బంది పాల్గొన్నారు.

5న పాలిటెక్నిక్ స్పాట్ అడ్మిషన్లు

ప్రజాశక్తి-కదిరి టౌన్

పట్టణ సమీపంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 5వ తేదీ స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ కె.రమ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎలక్ట్రికల్, ఆటోమొబైల్ కోర్సుల్లో ఖాళీ సీట్లను భర్తీ చేసేందుకు ఈ నెల 4వ తేదీ లోపు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. వివరాలకు కళాశాలలో సంప్రదించాలన్నారు.

రైతు శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం

'అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్' చెక్కుల పంపిణీలో మంత్రి సవిత, కూటమి నాయకులు

ప్రజాశక్తి-పెనుకొండ

రాయలసీమ సాగునీటి రంగానికి సిఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యమిస్తున్నారని, వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేస్తూ రైతులకు అండగా నిలుస్తున్నారని మంత్రి ఎస్.సవిత తెలిపారు. పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో శనివారం 'అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్' నిధుల మొదటి విడత పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ కింద 42,503 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ. 5 వేలు చొప్పున రూ. 2125.15 లక్షలు, పిఎం కిసాన్ కింద 39,062 మంది రైతులకు రూ. 2వేల ప్రకారం రూ. 781.24 లక్షలు ఖాతాల్లో జమ చేశామన్నారు. హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టు ద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వైసిపి పాలనలో జగన్ అసమర్థ పాలన కారణంగా సీమలోని సాగునీటి ప్రాజెక్టులన్నీ మూలన పడ్డాయన్నారు. కూటమి ప్రభుత్వ పాలనను చూసి ఓర్వలేకపోతున్నారన్నారు. జైలు పాలైన అసాంఘిక శక్తులను పరామర్శిస్తూ రెచ్చగొడుతున్నారన్నారు. జగన్‌రెడ్డితో వైసిపి క్యాడర్ జాగ్రత్తగా ఉండాలని, ఆయన మాటలు విని రెచ్చిపోతే వారికే నష్టమని హితవు పలికారు. అనంతరం రైతులకు మంత్రి మెగా చెక్ అందజేశారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ ఆనంద్ కుమార్, వ్యవసాయ శాఖ ఎడి కృష్ణమీనన్, తహశీల్దార్ స్వాతి, ఎంపిడిఒ నరేష్‌కృష్ణ, యాదవ, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్లు కేశవయ్య, శ్రీనివాసులు, టిడిపి మండల, పట్టణ కన్వీనర్లు ఈశ్వరప్రసాద్, శ్రీరాములు యాదవ్, నాయకులు నారాయణస్వామి, మాధవనాయుడు, చిన్నప్పయ్య, రైతులు, పాల్గొన్నారు.

పురంలో రైతులకు మెగా చెక్కు అందజేస్తున్న ఎంపి పార్థసారథి

హిందూపురం : రైతన్నను అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని హిందూపురం ఎంపి బికె.పార్థసారథి తెలిపారు. శనివారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో హిందూపురం నియోజకవర్గ వ్యాప్తంగా అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకం కింద మొదటి విడతగా 21,827 మంది రైతులకు రూ.14.80 కోట్ల మెఘా చెక్కును రైతులకు జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌తో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్ప, మున్సిపల్ ఛైర్‌పర్సన్ డీఈ రమేష్‌కుమార్, మార్కెట్ యార్డు ఛైర్మన్ ఆశ్వర్థనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మడకశిరలో రైతులకు చెక్కు అందజేస్తున్న డిసిఎంఎస్ ఛైర్మన్, జెడిఎ

బత్తలపల్లి : సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన సిఎం చంద్రబాబుకు రైతు కష్టం విలువ బాగా తెలుసునని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. మండలంలోని పోట్లమర్రి గ్రామంలో నిర్వహించిన 'అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్' తొలి విడత పంపిణీ కార్యక్రమంలో శ్రీరామ్ పాల్గొన్నారు. ముందుగా సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు వడ్లతో,



పుట్టపర్తి : పెడపల్లిలో రైతులకు చెక్కు అందజేస్తున్న డిసిఎంఎస్ ఛైర్మన్, జెడిఎ

పాలతో అభిషేకం చేశారు. నియోజకవర్గంలో 37,903 మంది రైతులకు రూ. 26.53 కోట్లు ఖాతాల్లో జమ అయిందన్నారు. అనంతరం శ్రీరామ్ అధికారులతో కలిసి రైతులకు మెగాచెక్కు అందజేశారు. కార్యక్రమంలో ఏవో ఓబిరెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ అయ్యప్ప, నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్ : పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ సొమ్మును రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి అనంతపురం జిల్లా డిసిఎంఎస్ ఛైర్మన్ వెంకటేశ్వర్లు సూచించారు. మండలంలోని పెడపల్లి గ్రామ సహకార పరపతి సంఘం కార్యాలయంలో శనివారం నియోజకవర్గ స్థాయి పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ తొలి విడత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా డిసిఎంఎస్ ఛైర్మన్ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు హాజరై ప్రసంగించారు. ఛైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 50 శాతం రాయితీపై వ్యవసాయ పరికరాలు, బోరు బావులు ఉన్న రైతులకు 90 శాతం రాయితీతో డ్రిప్, 50 శాతం రాయితీతో స్ప్రింక్లర్లు ఇస్తుందన్నారు. నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ ద్వారా 44,348 మంది రైతులకు రూ. 30,37,96,000 జమ చేశామన్నారు. జెడిఎ వైవి.సుబ్బారావు మాట్లాడుతూ రైతుల రైతు సేవా కేంద్రం వెళ్లి ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు. రైతులు సాంకేతి పద్ధతులను వినియోగించుకోవాలని, డ్రోన్ లాభాలు, రాయితీల గురించి వివరించారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శుభదాస్, ఎంఎంసి ఛైర్మన్ పూల శివప్రసాద్, తహశీల్దార్ కళ్యాణ చక్రవర్తి, ఎంపిడిఒ నాగేశ్వర్‌రెడ్డి, సర్పంచి మంగ్లీ బాయ్, సింగిల్‌విండో అధ్యక్షులు శ్రీరామిరెడ్డి, నాయకులు విజయకుమార్, శ్రీరామ్‌నాయక్, విక్రమ్, భాస్కర్‌రెడ్డి, తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి బొమ్మయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ కుళ్లాయప్ప, తిప్పేనాయక్, రైతులు పాల్గొన్నారు.

మడకశిర టౌన్: కూటమి ప్రభుత్వం రైతుల శ్రేయస్సే లక్ష్యంగా పని చేస్తుందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. పట్టణంలోని రైతు సేవా కేంద్రం వద్ద శనివారం నిర్వహించిన పిఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పంపిణీ కార్యక్రమంలో గుండుమల ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా 'అన్నదాత-సుఖీభవ' పథకం ద్వారా తొలి విడతలో పిఎం కిసాన్ కింద రూ.2వేలు, రాష్ట్ర వాటా రూ. 7వేలు రైతుల ఖాతాల్లో జమ చేసిందన్నారు. నియోజకవర్గంలో 43,300 మంది రైతులకు రూ. 29.52 కోట్ల మొత్తం జమ చేసినట్లు తెలిపారు. ఏడాదిలో విడతల వారీగా రూ.20వేలు ఇస్తుందన్నారు. అనంతరం రైతులకు మెగాచెక్కులు అందజేశారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సూర్యనారాయణరెడ్డి, తహశీల్దార్ హసీనాసుల్తానా, వ్యవసాయ అధికారి తిమ్మప్ప, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గురుమూర్తి, నగర పంచాయతీ ఛైర్మన్ నరసింహరాజు, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.



పెనుకొండలో రైతులకు అన్నదాతసుఖీభవ మెగా చెక్కు అందజేస్తున్న మంత్రి సవిత

ధర్మవరం రూరల్ : పట్టణంలోని మార్కెట్ యార్డులో నిర్వహించిన అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ తొలి విడత నిధుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరీష్‌బాబు, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదనరెడ్డి హాజరై మాట్లా డారు. రైతులే దేశానికి మూలస్తంభం, వారి శ్రేయస్సే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకెళ్తున్నాయన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్, అగ్రికల్చర్ ఏవో ముస్తఫా, ఈవోఆర్‌డి వెంకటేష్, మార్కెట్ యార్డ్ ఛైర్‌పర్సన్ అరుణకుమారి, వైస్ ఛైర్మన్ అయ్యప్ప, డైరెక్టర్లు సాకే ఓబులేసు, రాఘవరెడ్డి, ఆజాద్, నాయకులు జింకా చంద్రశేఖర్, గొట్లూరు చంద్ర, శ్యామ్, నబిరసూల్, రాజు పాల్గొన్నారు.

బుక్కపట్నం : రైతుల కుటుంబాల్లో ఆనందం నింపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టిడిపి మండల నాయకులు పేర్కొన్నారు.



ధర్మవరంలో రైతులకు మెగా చెక్కు అందజేస్తున్న చిలకం, హరీష్‌బాబు

అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ నిధులు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ కావడంతో శనివారం వారు స్థానిక తేరు కూడలిలో సంబరాలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎన్నికల హామీ మేరకు కూటమి ప్రభుత్వం రైతులకు అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకం కింద తొలి విడతగా రూ. 7వేల చొప్పున జమ చేసిందన్నారు. రైతులకు ఏడాదికి మొత్తం రూ. 20వేలు అందజేస్తుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తూ రైతుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి బాణసంచా పేల్చారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మల్లిరెడ్డి, బుక్కపట్నం సహకార సంఘం అధ్యక్షుడు చెన్నకృష్ణ, నాయకులు సామకోటి ఆదినారాయణ, గంగాధర్, సాకే యశోద, ఎర్రకేసి, వెంకటరాముడు, సంజీవరాయుడు, బాలు, చంద్ర, మంజునాథ్, జయరాం పాల్గొన్నారు.

బుక్కపట్నంలో సిఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న టిడిపి నాయకులు

విద్యాసంస్థల్లో అధిక ఫీజులపై చర్యలు తీసుకోవాలి

ఆర్‌జెడి, డివైఇఒలకు ఎస్ఎఫ్ఐ వినతి

ప్రజాశక్తి-పెనుకొండ టౌన్

జిల్లా వ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రయివేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఈరేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్‌జెడి సురేష్‌బాబు, డివైఇఒ చెన్నకేశవప్రసాద్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈరేష్ మాట్లాడుతూ ప్రవేటు ఇంటర్మీడి యట్ కళాశాలలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని వారిని కట్టడి చేయాలన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం నాసిరకంగా ఉంటుందని, నాణ్యత పాటించాల న్నారు. ఎక్కడో తయారు చేసి పార్సిల్ తీసుకొచ్చి విద్యార్థులకు వడ్డిస్తున్నారని, దీంతో ఫుడ్ పాయిజన్ జరిగే అవకాశం ఉందన్నారు. కావున అన్ని కళాశాలల్లో

ఆర్‌జెడి, డివైఇఒలకు వినతి ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

వంట గదుల నిర్మాణం చేపట్టాలన్నారు. అర్ధాంతరంగా ఆగిన నాడు-నేడు పనులను పూర్తి చేసి బాలికలకు వాష్ రూమ్స్ అందుబాటులోకి తీసుకురావాలన్నారు. గ్రామీణ విద్యార్థినులన దృష్టిలో ఉంచుకుని కళాశాలల వేళల మార్పుపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రవణ్, అనిల్ పాల్గొన్నారు.

ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యం : జడ్జి

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

పట్టణ, గ్రామీణ, అట్టడుగు ప్రజలందరికీ న్యాయం చేయడమే జాగృతి కమిటీ లక్ష్యమని మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు తెలిపారు. పట్టణంలోని కోర్టు ఛాంబర్‌లో శనివారం జాగృతి కమిటీ సభ్యులతో జడ్జి సమావేశం నిర్వహించారు. జాగృతి కమిటీ నిర్వహించాల్సిన విధి విధానాలు, ప్రజల న్యాయం చేయడంపై పలు సూచనలు చేశారు. జడ్జి వెంకటే శ్వర్లు మాట్లాడుతూ ఎక్కడ ఎవరికి అన్యాయం జరిగినా వారి సమస్యను పరిష్కరించేందుకు జగృతి కమిటీ కృషి చేయాలన్నారు. న్యాయవ్యవస్థ, చట్టాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల న్నారు. ప్రజలకు ఉచితంగా న్యాయాన్ని తప్పక అందజేయాల్సిన అవసరం

సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి వెంకటేశ్వర్లు

ఉందన్నారు. ఏదైనా సమస్య వస్తే టోల్ ఫ్రీ నెంబర్ 15100కు ఫోన్ చేసి సలహాలు, సూచనలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు బాలసుందరి, బిల్లే రవీంద్ర, ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ, తహశీల్దార్ సురేష్ బాబు, అసిస్టెంట్ పోస్ట్‌మాస్టర్ మణికంఠ, వన్ టౌన్ ఎస్ఐ కేతన్న, పారా లీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

బళ్లారి రాఘవకు నివాళి

ప్రజాశక్తి-బత్తలపల్లి

నాటక పితామహుడు బళ్లారి రాఘవ కళామతల్లి ముద్దుబిడ్డ అని, ఆయన జీవితం తెలుగు జాతికి ఆదర్శనీయమని అధికారులు కొనియాడారు. బళ్లారి రాఘవ జయంతి సందర్భంగా శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపిడిఒ నరసింహనాయుడు మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ కళామతల్లి ముద్దుబిడ్డ రాయలసీమలోని ఉమ్మడి అనంతపురం జిల్లా వాసి కావడం గర్వకారణమన్నారు. నాటక రంగానికి వన్నె

బళ్లారి రాఘవ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు

తెచ్చిన మహానటుల్లో బళ్లారి రాఘవ ఒకరన్నారు. సాహిత్యం, నటన, ప్రతిభా పాటవాలు బళ్లారి రాఘవకు బాల్యం నుంచే అలవడ్డాయన్నారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి జి.శ్రీనివాసులు, కార్యాలయ, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమమే లక్ష్యం

లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు

ప్రజాశక్తి-హిందూపురం

కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా అసోసియేషన్ ముందుకు వెళ్తోందని, అయితే కొంతమంది ఇటీవల రాజకీయ రంగు పూసి అసోసియేషన్‌ను నిర్వీర్యం చేయాలని చూస్తే సహించే ప్రసక్తే లేదని లారీ అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. హిందూపురం కేంద్రంగా లారీలను ఏర్పాటు చేసుకుని చాలా మంది జీవనం సాగిస్తున్నారని తెలిపారు. రెండు రోజుల క్రితం టిడిపి నాయకులు గోవిందు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడుతు న్నారని హుమాయిన్, అంజాద్ తదితరులు అసత్య ఆరోపణలు

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

చేస్తున్నారన్నారు. వారి స్వార్థం కోసం అసత్య ఆరోపణలు చేయడం మంచిది కాదన్నారు. అసోసియేషన్ సభ్యులు వీరిని పిలిపించి ప్రవర్తన మార్చుకోమని నచ్చజెప్పినప్పటికీ లెక్కచేయకుండా కార్మికుల నోట్లో మట్టి కొట్టాలని చూస్తున్నారన్నారు. ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే సహించే ప్రసక్తే లేదని అన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు మల్లికార్జున, మజీద్, శ్రీనివాసరెడ్డి, ఆఫీజ్, నాగేంద్ర, తయుబ్ తదితరులు పాల్గొన్నారు.

టీ స్టాల్‌లో చోరీ

చిలమత్తూరు : మండలంలోని కొడికొండ చెక్‌పోస్ట్ సమీపంలో ఆర్చి పక్కన ఉన్న ఓ టీ స్టాల్‌లో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు.. మంజులమ్మ అనే మహిళ టీ దుకాణం నడుపుతూ తన ఇద్దరు పిల్లలను పోషించుకుంటోంది. రాత్రి సమయంలో కారులో వచ్చిన దుండగులు ముందుగా మెడికల్ షాపులో చోరీకి యత్నించి విఫలమయ్యారు. పక్కనే ఉన్న టీ స్టాల్ షట్టర్ పగలగొట్టి లోపలికి చొరబడి రూ. 30 వేల నగదు, రూ. 7వేల విలువ చేసే సిగరెట్లు, ఇతర వస్తువులు ఎత్తుకెళ్లారు. పిల్లల చదువుల కోసం చీటీ ద్వారా తెచ్చిన డబ్బులు రూ. 30వేలు దొంగలు ఎత్తుకెళ్లారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘట నా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

పాఠశాలకు ఫ్యాన్లు, స్పోర్ట్స్ కిట్లు వితరణ

ప్రజాశక్తి-తాడిమర్రి

మండలంలోని ఆత్మకూరు గ్రామ జడ్పీ హైస్కూల్‌కు శనివారం పూర్వ విద్యార్థులైన ముసుగు రాజశేఖర్, ముసుగు శ్రీనివాసులు, ముసుగు ఈశ్వరయ్య, సిపి.రాఘవరెడ్డి, కల్లె శివయ్య, బిల్లే ప్రతాప్, అంకె తేజ, తదితరులు కలిసి 10 సీలింగ్ ఫ్యాన్లు, స్పోర్ట్స్ కిట్లు అందజేశారు. వారిని ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది అభినందించారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

ప్రజాశక్తి-నల్లచెరువు

మండలంలోని ఉప్పార్లపల్లికి చెందిన రహమత్‌బికి సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ. 22,500 చెక్కును శనివారం టిడిపి మండల నాయకులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మహమ్మద్, రామంజి, మల్లికార్జుననాయుడు పాల్గొన్నారు.

ఒబిసి విద్యార్థి సంక్షేమ సంఘం వెబ్‌సైట్ ప్రారంభం

ప్రజాశక్తి-కదిరి టౌన్

ఒబిసి సంక్షేమ సంఘం రూపొందించిన వెబ్‌సైట్ విద్యార్థులకు బాసటగా నిలుస్తుందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం నాయకులు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రూపొందించిన ఒబిసి విద్యార్థి వెబ్‌సైట్‌ను శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతా నాగరాజు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఒబిసి సంక్షేమ సంఘం రూపొందించిన వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

వికలాంగులకు ఫ్రెండ్స్ ట్రస్ట్ చేయూత

ప్రజాశక్తి-తలుపుల

మండలంలోని వికలాంగులకు శనివారం రూలర్ డెవలప్మెంట్ ఫ్రెండ్స్ ట్రస్ట్ ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ట్రస్టు సభ్యుడు మన్సూర్ మాట్లాడుతూ ఒక పంచాయతీ నుంచి 17 మంది వికలాంగులను ఎంచుకుని ట్రస్టు ద్వారా నిత్యాసరుకులు, భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు. వికలాంగుల్లో నిత్యం చిరునవ్వు చూడడమే ట్రస్ట్ ఉద్దేశం అన్నారు. వికలాంగులకు ట్రస్ట్ ఎప్పటికీ తోడ్పడుతుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల దివ్యాంగుల అధ్యక్షుడు కేబి శ్రీరాములు, సెక్రటరీ శీన, దివ్యాంగుల బంధుమిత్రులు పాల్గొన్నారు.

ఎంఇఒను కలిసిన ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-రొద్దం

మండల నూతన ఎంఇఒ-1గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన బి.అరవింద్‌కుమార్‌ను శనివారం ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. స్థానిక శేషాపురం కాలనీలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న బి.నగేష్ స్వాగతం పలికారు. అలాగే స్థానిక శ్రీ సాయి టీచ్ హైస్కూల్ కరస్పాండెంట్ తిమ్మారెడ్డి, మదర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ ధనుంజయరెడ్డి, శేషాపురం గ్రామంలో ఉన్న శ్రీసాయి విద్యాజ్యోతి విద్యావిహార్ కరస్పాండెంట్ మౌలాలి, పలు విద్యాసంస్థల యాజమాన్యాలు ఎంఇఒ-1ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మహిళకు కుట్టుమిషన్ పంపిణీ

ప్రజాశక్తి-కొత్తచెరువు

స్థానిక నాగిరెడ్డిపల్లి దారిలోని గుడిసెల్లో నివాసం ఉంటున్న పేద మహిళ హుస్సేన్‌బి ప్లాస్టిక్ డ్రమ్ములు విక్రయిస్తూ పిల్లలను పోషించుకుంటోంది. ఆమె ఆర్థిక ఇబ్బందులు తెలుసుకున్న కిత్మత్ ఏ కల్క్ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ షామీర్ కుట్టుమిషన్ ఏర్పాటు చేశాడు. దాన్ని శనివారం సిఐ మారుతి శంకర్ చేతుల మీదుగా ఆమెకు అందజేశారు. కార్యక్రమంలో రామంజి, గోపి, పోలీసులు పాల్గొన్నారు.

టిడిపి సీనియర్ నాయకుడి హఠాన్మరణం

ప్రజాశక్తి-తనకల్లు

తనకల్లుకు చెందిన టిడిపి ముస్లిం మైనారిటీ సీనియర్ నాయకులు, రేషన్ డీలర్ బిఎస్.హిదాయతుల్లా శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. హిదాయతుల్లా ఇంట్లో ఉండగా సాయంత్రం ఉన్నఫళంగా గుండెపోటు రావడంతో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ఇతడు టిడిపి ఆవిర్భావం నుంచి ఈ పార్టీలోనే కొనసాగుతూ మండలంలో పార్టీని బలోపేతం చేసేందుకు తన వంతుగా కృషి చేశారని, ఇలాంటి నాయకుడిని కోల్పోవడం పార్టీకి తీరని లోటు అని మండల నాయకులు తెలిపారు.

బిఎస్.హిదాయతుల్లా (ఫైల్‌ఫోటో)

పల్లెల్లో వికసించిన ఉద్యోగ కుసుమాలు

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

పుట్టపర్తి ఎస్ఐ బాలకొండ వీరన్న సహకారం, ప్రోత్సాహంతో కానిస్టేబుల్ ఉద్యోగం సాధించానని ఒడిసి మండలంలోని కుంట్లవారిపల్లి గ్రామానికి చెందిన పల్లా మంజునాథ్ తెలిపారు. సాధారణ రైతు రామకృష్ణ, సుభద్రమ్మ దంపతుల కుమారుడు మంజునాథ్ జిల్లా స్థాయిలో 127వ ర్యాంకు సాధించి సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. ఎస్ఐ బాలకొండ వీరన్న గత 8 ఏళ్లుగా నిరుద్యోగ యువతకు పోలీసు ఉద్యోగాలకు సంబంధించి సలహాలు, సూచనలు ఇస్తున్నారన్నారు. ఆయన ప్రోత్సాహంతోనే ఉద్యోగం సాధించానని తెలిపారు.

ధర్మవరం రూరల్ : పట్టణంలోని కేశవనగర్‌కు చెందిన కాంతమ్మ, చంద్రశేఖర్ దంపతుల కుమారుడు భరత్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. తల్లిదండ్రులు మాట్లాడుతూ తాము ఎంతో కష్టపడి చదివించామని అందుకనుగుణంగా భరత్ పోలీస్ ఉద్యోగం సాధించినందుకు సంతోషంగా ఉందన్నారు. భరత్‌ను కుటుంబ సభ్యులతో పాటు కొండమీదరాయుడు, బండారు సత్యనారాయణ, శివశంకర్, పామిశెట్టి రమేష్, తదితరులు అభినందించారు.

రొద్దం : మండలంలోని బూచెర్ల గ్రామానికి చెందిన మద్దిలేటి కానిస్టేబుల్ ఉద్యోగం సాధిం చాడు. ఈ యువకుడు గతంలో ఎస్ఐ కావాలనే పట్టుదలతో ప్రయత్నం చేయగా తండ్రి మృతి చెందడంతో సాధించలేకపోయాడు. ఆ తర్వాత హైదరాబాద్‌లో పలు ప్రయివేట్ కంపెనీల్లో పని చేశాడు. ఇటీవల వెలువడిన ఫలితాల్లో కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. అలాగే కలిపిమరవపల్లి గ్రామానికి చెందిన గాయత్రి, ప్రతిభాభారతి కూడా పోలీసు ఉద్యోగానికి ఎంపికయ్యారు.

గుడిబండ : మండలంలోని మోపురుగుండు గ్రామానికి చెందిన లక్ష్మమ్మ, పాతలింగప్ప దంపతుల కుమారుడు జిపి.గిరీష్ ఎపీఎస్పీ కానిస్టేబుల్ ఫలితాల్లో విజయం సాధించారు. అతడి తల్లిదండ్రులు కూలి పనులు చేసి గిరీష్‌ను చదివించారు. వారి కష్టాన్ని అర్థం చేసుకున్న గిరీష్ పట్టుదలతో చదివి పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించడంతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

పరిగి : రేవతికి మిఠాయి తినిపిస్తున్న తల్లి పాపమ్మ

పరిగి : మండలంలోని శాసనకోట గ్రామానికి చెందిన రేవతి పోలీస్ ఉద్యోగానికి ఎంపికైంది. తన పదేళ్ల వయసులోనే తండ్రిని కోల్పోయినా తల్లి ఆసరాతో కష్టపడి చదివిన రేవతి 112 మార్కులతో సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించి పలువురికి ఆదర్శంగా నిలిచింది. తన తల్లి పాపమ్మ పరిగిలోని ఓ గార్మెంట్స్‌లో పని చేస్తూ తనను చదివించిందన్నారు. అనంతపురం ప్రభుత్వ హాస్టల్‌లో ఉంటూ వారి సూచనలు, సలహాలతో పాటు లైబ్రరీలో అందుబాటులో ఉన్న పుస్తకాలు చదివానన్నారు. కూతురికి ఉద్యోగం రావడంతో ఆమె తల్లి ఆనందానికి అవధులు లేకపోయాయి.

భరత్

మంజునాథ్

గాయత్రి

మద్దిలేటి

గిరీష్

జనంపై అధిక 'వడ్డీ'ంపు..!

ప్రజాశక్తి-అనంతపురం

అధిక వడ్డీ వ్యాపారం మళ్లీ తెరపైకి వచ్చింది. పేదల ఆర్థిక అవసరాలను ఆసరగా చేసుకున్న కొందరు అధిక వడ్డీకి డబ్బులు ఇస్తున్నారు. నెలకు రూ. 2 సాధారణ వడ్డీ కాగా కొందరు ఏకంగా వారానికి రూ.10 వసూలు చేస్తున్నారు. ఇంత మొత్తం చెల్లించలేని బాధితులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఇచ్చిన డబ్బు వడ్డీతో సహా చెల్లించాల్సిందే అంటూ వడ్డీ వ్యాపారులు భౌతిక దాడులకు తెగబడుతున్నారు. ఇలాంటి ఘటనే శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో గత వారం చోటు చేసుకుంది. ధర్మవరం పట్టణానికి చెందిన చేనేత వ్యాపారి రమణ అదే పట్టణానికి చెందిన రాజా నుంచి వడ్డీకి డబ్బులు తీసుకున్నాడు. ఇచ్చిన అసలు కట్టే పెద్ద మొత్తంలో అప్పటికే వడ్డీ చెల్లించిన రమణ ప్రస్తుతం తన ఆర్థిక పరిస్థితి బాగా లేదని అంత వడ్డీ చెల్లించలేనని చెప్పాడు. దీంతో వడ్డీ వ్యాపారులు ఏకంగా రమణ ఇంటికి వెళ్లి అతని భార్య, పిల్లలపై భౌతిక దాడులకు తెగబడ్డారు. ఈ దాడి ఘటన సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో పెద్ద సంచలనం అయ్యింది. స్పందించిన సత్యసాయి జిల్లా పోలీసులు దాడి చేసిన ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. రమణ ఘటన సామాజిక మాధ్యమాల ద్వారా వెలుగులోకి రావడంతో అధిక వడ్డీ వ్యాపారుల ఆగడాలు వెలుగు చూశాయి. ఇలా వెలుగు చూడకుండా ఇంకెతమంది అధిక వడ్డీ ఉచ్చులో ఇరుక్కుపోయి జీవితాలను నాశనం చేసుకుంటు న్నారన్నది ప్రశ్నార్థకంగా మారింది. అధిక వడ్డీ మహ మ్మారి ధర్మవరం వరకే పరిమితం కాలేదని, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో ఉన్నట్లు తెలు స్తోంది. చిరువ్యాపారులు, పేదలకు బ్యాంకుల ద్వారా అప్పులు ఇవ్వకపోవడంతోనే ప్రయివేటు వ్యాపారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఉంది. బ్యాంకులో ఏదైనా రుణం కావాలంటే సవాలక్ష నిబంధనలు అడ్డుగా ఉంటున్నాయి. ప్రభుత్వం సైతం రుణాల మంజూరుపై బ్యాంకర్లకు ఎలాంటి ఆదేశాలూ ఇవ్వడం లేదు. ఈ నేపథ్యంలో పేదలు ప్రయివేటు వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీకి అప్పులు తీసుకుని వాటిని తీర్చలేక కుటుంబాలు మొత్తం అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయి. ప్రభుత్వం స్పందించి చిరువ్యాపారులు, పేదలకు బ్యాంకుల ద్వారా రుణ మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని సిపిఎం, ప్రజాసంఘాలు డిమాండ్ చేశారు.

ఈ వారంలో శ్రీ సత్యసాయి జిల్లా పోలీసుల వ్యవహార శైలి కాస్త విమర్శలకు తావిచ్చింది. తలుపుల మండలం రాజనాలపల్లి గ్రామానికి చెందిన యువకుడు నవీన్‌ను దొంగతనం ఆరోపణల నేపథ్యంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా మరుసటి రోజు ఆ యువకుడు తనకు దొంగతనంతో ఎలాంటి సంబంధం లేదని, పోలీసులు బలవంతపెట్టి తనను కేసులో ఇరికిస్తు న్నారంటూ ఓ సెల్ఫీవీడియో తీసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన జిల్లాలో తీవ్ర సంచలనం రేపింది. యువకుని కుటుంబానికి మద్దతుగా కులసంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించి యువకుని ఆత్మహత్యకు కారణం అయ్యారంటూ మృతుని కుటుంబ సభ్యులు విమర్శలు చేశారు. ఇక కదిరి మండలం కాలసముద్రం గ్రామంలో కొందరు యువకులు అదే గ్రామానికి చెందిన మరికొందరిపై దాడులకు పాల్పడ్డారు. గంజాయి మత్తులోనే ఈ దాడి జరిగిందంటూ బాధితులు, వారి కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ ఘటనపై జిల్లా పోలీసులు స్పందించి దాడి చేసిన యువకులు గంజాయి సేవించలేదని, కేవలం మద్యం మత్తులోనే ఇది

జరిగిందని వివరణిచ్చారు. ఈ నేపథ్యంలో ఎస్పీ వి.రత్న ఆ గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీసులు వచ్చిన సమయంలో ఆ గ్రామానికి చెందిన కొందరు మహిళలు ఎస్పీని అడ్డుకున్నారు. గంజాయి మత్తును తమ గ్రామం నుంచి తరిమేయాలంటూ నినాదాలు చేశారు. ఓ మహిళ ఏకంగా పోలీసుల ఎదుటే వాస్మోయిల్ తాగి ఆత్మహత్యకు యత్నించింది. పోలీసులు అడ్డుకోవడంతో పరిస్థితి సద్దుమణిగింది.

రాజకీయ విమర్శల హీట్ కూడా ఈ వారంలో కన్పించింది. రాప్తాడు నియోజకవర్గంలో వైసిపి, టిడిపి ముఖ్య నేతల మధ్య మాటలయుద్ధం నడిచింది. చాలా రోజుల తర్వాత నియోజకవర్గానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి రాప్తాడు నియోజకవర్గ వైసిపి విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని పరిటాల కుటుంబంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. పరిటాల కుటుంబం అక్రమాలన్నింటినీ బయటకు తీస్తానంటూ హెచ్చరికలు చేశారు. దీనిపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కూడా ఘాటుగానే బదులిచ్చారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్రమాలు చేసిన తోపుదుర్తి లాంటి అవినీతిపరుల తాటాకు చప్పుళ్లకు భయపడమంటూ బదులిచ్చారు.